విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అనధికార మట్టి తొలకాలు!

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెద ముత్తేవిలో గురువారం యథే చ్ఛగా మట్టి తోలకాలు కొనసా గాయి. దీనికి అధికారుల నుంచి ఏ విధమైన అనుమ తులు లేనట్టుగా తెలిసింది.

అయినంపూడి డ్రైన్ సమీపంలోని పొలం నుంచి గ్రామంలోని ఇంటి వద్దకు తోలకాలుజరిగాయి. దీనికి సంబంధించిన సమాచారం అధికారులకు తెలియడంతో మధ్యాహ్నం నుంచి నిలిపివేసినట్లుతెలిసింది..

అర్హులైన రైతులందరికీ లబ్ధి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరులో వ్యవసాయ అధికారులతో కలిసి గ్రామ రైతు డొక్కా గోవిందరాజులు పొలంలో కలెక్టర్ డి.జె.బాలాజీ గురువారం వరి విత్తనాలు వెదజల్లే పద్ధతి పరిశీలించి, కలెక్టర్ స్వయంగా వరి విత్తనాలు వెదజల్లారు. అనంతరం రామరాజుపాలెం కాలువ పక్క పొలాల్లో రైతులు వేసిన వరి నారుమడి పరిశీలించారు. మాన్యువల్‌గా వెదజల్లే విధానం, ట్రాక్టర్ (సీడ్ డ్రిల్) ద్వారా వరి విత్తనాలు విత్తే విధానం పరిశీలించారు. వరి పొలాలను సాగుకు సిద్ధం చేసే క్రమంలో రోటోవేటర్ ద్వారా చదును చేసే విధానం కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తనను కలిసిన రైతులతో మాట్లాడి వరి సాగు సమస్యలు, దిగుబడి వ్యయం తదితర అంశాలపై రైతులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలకరి సాగు సీజన్ ప్రారంభమైందని, రైతు భరోసా క్రింద రైతులకు సాగు పెట్టుబడి సాయం అందే విధంగా, ఇతర రైతు సంక్షేమ పథకాల కింద అందవలసిన సాయం రైతులకు అందేలా చూస్తామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి, ఏ డి ఏ మనిధర్, మండల వ్యవసాయ అధికారి జివి శివప్రసాద్, తహశీల్దారు శాంతి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పీఎం కిసాన్ విడుదలలో గందరగోళం!

విశాలాంధ్ర బ్యూరో మచిలీ పట్నం:- కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల గందరగోళంగా మారింది. ఎప్పుడు ఏ రైతుల ఖాతాలో జమవుతుందో.... ఎందుకు ఆగిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను కేంద్రం ఎలాగూ గుర్తించడం లేదు. నిబంధనలకు అనుగుణంగా వ్యవసాయ భూమి ఉన్న రైతులకు పథకాన్ని అందించడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. 17 విడతలలో కృష్ణాజిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతుల సంఖ్యను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది. ఎరువులపై రాయితీలు తగ్గించడం, డీజిల్ పై ప్రభుత్వాలు పన్నుల మోత మోగించ టం తో ట్రాక్టర్ కిరాయిలు భారీగా పెరిగిపోయాయి. దీంతో వ్యవసాయ పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. ఎకరం విస్తీర్ణంలో వరి పండించాలన్న రూ. 40 వేలు వ్యయం అవుతుంది. చెరకు, పసుపు, కంద, మిర్చి, అరటి తదితర వాణిజ్య పంటలు పండించాలంటే రూ లక్షకు పైగా వ్యయం అవుతుంది. ఈ క్రమంలోనే రైతులకు పకింత ఉపశమనం కలిగించటానికి కేంద్రం పి ఎం కిసాన్ సమ్మాన్ ప్రవేశపెట్టింది. పెట్టుబడి సాయంగా రైతులకు ఏటా మూడు తపాలుగా రూ. 6 వేలు జమ చేస్తుంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 17 వ విడత కృష్ణా జిల్లాలో 1,11,604 మంది రైతుల ఖాతాల్లో 22 కోట్ల 32 లక్షల 08 వేలు జమ చేశారు. ఒక్కో రైతుకు ఖాతాలో ఎప్పటిలాగే ఈ ద ఫా రూ. 2 వేలు చొప్పున జమయ్యాయి. మొదటి విడత లబ్ధి పొందిన రైతులతో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా తగ్గింది . మొదట విడుదల 1,88,426 మందికి లబ్ధి చేకూరింది . వీరితో పోలిస్తే 76,822 మంది లబ్ధిదారులు తగ్గిపోయారు. 16 విడుత లో కేవలం 66,219 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే కేంద్రం సమ్మన్ నిధిని జమ చేసింది.

వైసీపీ నాయకులపై ఫిర్యాదులు

విశాలాంధ్ర-గుడివాడ : వైసిపికి చెందిన కొంతమంది నాయకులు తమను బలవంతంగా వలంటరీ పోస్టులకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేశారని మాజీ వలంటీర్లు గురువారం 1 టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమపై వత్తిడి తీసుకువచ్చి తమను రాజీనామాలు చేయించిన నాయకులు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని, ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని వాపోయారు.

దళారుల చేతుల్లో మోసపోవద్దు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు తెలిసీ తెలియక కొనుగోలు చేసి ఇబ్బందులు పడవద్దని, రెవిన్యూ అధికారులను సంప్రదించి స్థలాలు కొనుగోలు చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని తహశీల్దార్ వై రవికుమార్ అన్నారు. రెవిన్యూ డే సందర్భంగా గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో తహశీల్దార్ అధ్యక్షతన రెవిన్యూ సమస్యల పరిష్కారదిశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లడుతూ స్థలాలు కొనుగోలు చేసేటప్పుడు రెవెన్యూ అధికారులను సంప్రదించి కొనుగోలు చేసుకోవాలని, దళారుల మాయమాటలలో పడి మోసపోవద్దన్నారు. పొలాల విషయంలో మీ దగ్గర ఉన్న దస్తావేజులు రెవిన్యూ కార్యాలయ రికార్డులలో నమోదై ఉన్నాయోలేదో తెలుసుకోవాలన్నారు. నమోదుకాని దస్తావేజులు ఉంటే తక్షణమే రెవిన్యూ అధికారులనూ సంప్రదించి కార్యాలయం రికార్డులలో నమోదు చేయించుకోవాలని వివరించారు. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేవరకు రెవిన్యూ కార్యాలయంతోనే తత్సంబంధాలూ ఉంటాయన్నారు . ప్రజలకు రెవెన్యూ శాఖ అందించు వివిధ సేవలను గురించి తహసీల్దార్ వివరించారు. అనంతరం పదవి విరమణ పొందిన రెవెన్యూ సిబ్బంది గోవర్ధన కుటుంబరావు, రామసుబ్బారావులను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రెవిన్యూ దినోత్సవాన్ని పురష్కరించుకుని కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ చేతులమీదుగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కట్టా రామ శివ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ తుమ్మూరు శేఖర్, టిడిపి సినియర్ నాయకులు ఇల్లూరి లీలాకృష్ణ ,రైతులు ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

మొక్కలను నాటుతున్న తహశీల్ధార్

పంటకాల్వలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మేజరు, మైనరు పంట కాలువలు, మురుగు కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటుకాడలను వెంటనే నిర్మూలించాలని, మురుగు, పంట కాలువల లో పేరుకుపోయిన మెరకను తీయించి, కట్టలు పటిష్టపరిచి కాల్వలకు మరమ్మతులు చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ కౌలురైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మరొక రెండు వారాల నుంచి నెల రోజులలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని ఈ దశలోపంటకాలువలకు నీరు విడుదల చేయక ముందే పనులు పూర్తి చేస్తే రైతులకు మేలు కలుగుతుందనిరైతు సంఘం నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పామర్రు నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులువర్లకుమార్ రాజా ఈ విషయం పై దృష్టి సారించి రైతులు, కౌలు రైతులకు న్యాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించే దిశలో ఎమ్మెల్యే కృషి చేస్తారనేఆశాభావాన్ని సైతం వారువ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ సిద్ధంగా ఉంది కావున సంబంధిత అధికారులతో చర్చించి మండలంలోని మేజర్, మైనర్ కాలువలలో పూడికతీత పనులు తీయించాలని, కాలువలకు మరమ్మతులు చేపట్టాలని ఏపీ కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేసింది.

'నేను బడికి పోతా'

విశాలాంధ్ర-కూచిపూడి : "బడి ఈడు పిల్లలుబడిలోనే ఉండాలి.. పనిలో కాదు" అంటూ మొవ్వ మండలం పెదపూడి ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులు నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఆ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం' నేను బడికి పోతా' కార్యక్రమం ద్వారా ఊరేగింపు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు1,2 ఎన్ శివశంకర్, కాటూరి శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ వచ్చే నెల 12 తారీకు లోపుగా బడి మానేసిన పిల్లలను గుర్తించి మరల బడిలో చేర్పించటానికి చర్యలు చేపడుతున్నామన్నారు. నేనుబడికిపోతాంకార్యక్రమం ద్వారా గ్రామాలలో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లల్ని గుర్తించటం, వలంటీర్ల సహాయంతో ఆ పిల్లలను బడిలో చేర్పించడం, అలాగే విద్యార్థులకు స్టూడెంట్ కిట్ తో పాటు ఇతర ప్రోత్సాహకాలను అందించడం, కొత్తగా బడిలో చేరిన పిల్లల సామర్థ్యాలను గుర్తించడం, పిల్లలను వయస్సుకు తగినట్లుగా తరగతులలో చేర్పించి ఆ తరగతిలో స్థాయి చేరుకునేందుకు బ్రిడ్జి కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వడం, అలాగే బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి బడిబయటపిల్లలు లేని గ్రామాలుగా ప్రకటించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పామిరెడ్డికరుణాకర రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్. ఎస్. నాగమల్లేశ్వరరావు,కంచర్ల నిర్మల,తుంగలగీత,ఎన్. నిర్మలా జ్యోతి, ఎస్ విజయ రాణి, విశ్రాంత ఉపాధ్యాయులు పాగోలు రమేష్ బాబు, సి ఆర్ పి లు తాతా సమర్పణ రావు (కూచిపూడి), కంచర్ల ఆంజనేయులు (పెడసనగల్లు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన నినాదాలతో పురవీధులు మార్మోగాయి.

ఎరువుల షాపుల తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : ఖరీఫ్ సీజన్ ప్రారంభమవడంతో సార్వా వరి వంగడాల విక్రయాల దుకాణాలను గురువారం తనిఖీలు నిర్వహించారు.. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని లైసెన్సు దారుల దుకాణాలను పరిశీలించి విక్రయించే వరి వంగడాలపై ఆరా తీసి నమోదు చేసుకున్నారు. తనిఖీ అధికారిగా విచ్చేసిన వ్యవసాయశాఖగన్నవరంసబ్ డివిజన్ ఏ.డి.ఏ . టి. శ్రీనివాసరావు స్టాకు వివరాలను, స్టాక్ బోర్డులను,వరి విత్తనాల రకాలను,మొలకశాతాన్ని పరిశీలించారు. అదేవిధంగా వరి విత్తనాల శాంపిల్స్ కూడా సేకరించారు. మండలంలోని పెదపూడి, కాజ, నిడుమోలు, మొవ్వ దగ్గర ప్రాంతాల్లో గల తొమ్మిది దుకాణాలలో ఈ తనిఖీలు కొనసాగించారు. ఈయనతో పాటు మొవ్వ మండలవ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్. పాల్గొన్నారు. పెదపూడి గ్రోమోర్. ఎరువుల దుకాణంలోకూచిపూడి వి ఏ ఏ జొన్నలగడ్డ కుమార సోమేశ్వర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛా పరిరక్షణ కోసం పోరాటం

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగు భాషా పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, భావ వ్యక్తికరణ స్వేచ్ఛా పరిరక్షణ కోసం గత ప్రభుత్వంపై తాను చేపట్టిన పోరాటం సఫలం అయ్యిందన్నారు. గురువారం ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అవనిగడ్డ విచ్చేసిన సందర్భంగా అవనిగడ్డ ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో కృష్ణంరాజు మాట్లాడుతూ భాషా, ద్వేష పాలనకు వ్యతిరేకంగా తాను చేపట్టిన పోరాటం సఫలం అయ్యిందని, ఇది ప్రజలు గమనించి వారి వారి భావాలను ఓటు రూపంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన ప్రభుత్వం సుపరిపాలన అందించేలా భగవంతుని ఆశీసులు లభించాలని కోరారు. ఈ సమావేశంలో అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్విని కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), చల్లపల్లి మండల టిడిపి అధ్యక్షులు మోర్ల రాంబాబు, కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, కూటమి నేతలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

ప్రేమలీల(ఫైల్)

విశాలాంధ్ర-గుడివాడ : గుర్తు తెలియని రైల్ ఢీకోని మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివారాల ప్రకరం నందివాడ మండలం టెలిఫోన్ నగర్‌కు చెందిన కర్రే పేమలీల(63) మల్లాయిపాలేం సమీపంలోని గుర్తు తెలియని రైలే ఢీకోని మృతి చెందినట్లు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెనిగండ్ల రాము ఇటీవల తనను కలసిన అభిమానులకు విన్నవించిన విధంగా పుష్పగుచ్ఛలు దండలు కాకుండ విద్యార్థులకు ఉపయోగపడే నోట్సు పుస్తుకాలు ఇవ్వలని కోరడంతో అభిమానులు అందజేసిన నోట్సులను విద్యార్థులకు పంపిణి చేశారు. గురువారం స్థానిక ఎజికె ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నోట్సులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరుడు రామకృష్ణ, 1టౌన్ సి.ఐ ఇంద్రశ్రీనివాస్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల పాల్గొన్నారు.

కొండలమ్మ సన్నిధిలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారిని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గురువారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరము అమ్మవారికీ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకి అమ్మవారి యొక్క శేషవస్త్రాలు అమ్మవారి యొక్క చిత్రపటాలతో సత్కరించి, ప్రసాదాలు అందజేసారు. అలాగే వీరికి వేద పండితులు ఆశీర్వచనము ఇచ్చారు.

నిడుమోలులో 'గ్రాడ్యుయేషన్ డే'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలోగల ఐదుఅంగనవాడి కేంద్రాలలోని అర్హత పొందిన ప్రీ స్కూల్ విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లు అందజేసి' గ్రాడ్యుయేషన్ డే"కార్యక్రమాన్ని నిడుమోలు దళితవాడలోని అంగన్వాడీ కేంద్రంలో పండగ వాతావరణం లో నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో నర్సరీ, ఎల్.కే.జీ, యు.కే.జీ. పూర్తి చేసిన ఏడుగురువిద్యార్థులనుఆయా ప్రాంతాలలోని ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించడానికి వీలుగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడుమోలు సెక్టార్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా, ఎంపీ ఎలిమెంటరీ (ఎస్. డబ్ల్యూ.)పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ రాజేంద్రప్రసాద్, అంగన్వాడి కార్యకర్తలు కే జయశ్రీ, ఏం అనూష, ఎం నాగమల్లేశ్వరి, వివి నాగలక్ష్మి, టి రామలక్ష్మి, ఏఎన్ఎం బివి నాగమణి, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలపై కక్ష సాధించడం అవివేకం

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి అనుకులంగా వ్యవహరించిన వారిపై టిడిపి నాయకులు కక్ష సాధింపు దోరణి మంచి పద్దతి కాదని మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక బైయవారి వీధిలోని కఠారి ఈశ్వర్‌కుమార్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ తాను ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి అనుకులంగా లేనన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన అనతంరం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు తులసీలు డాక్టుమెంట్ రైటర్ చంద్రరాల హరిరాంబాబు, యార్లగడ్డ మురళీ, జూనియర్ జామ, ఇతర బిసి. ఎస్సీలను బెదిరించడం మంచి పద్దతి కాదన్నారు. గతంలో మీ పార్టీ, మీ పైన అనుచిత వాఖ్యలు, ఇతర చర్యలు వారు నిజంగ చెప్పాటినట్లతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవలి తప్ప ఇలా బెదిరించడం మంచి పద్దతి కాదని హితవు పలికారు.

రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన' రెవెన్యూ దినోత్సవం" వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా గ్రామ రెవెన్యూ అధికారులలుగావిధులు నిర్వహించి విశ్రాంతి తీసుకుంటున్న వీఆర్వోలలో ముగ్గురైనకావూరిభానుమూర్తి (కూచిపూడి), గోవాడ రాంబాబు (బార్లపూడి), కర్రా శ్యామ్ (మొవ్వ) లను శాలువ, పూలదండ,పుష్పగుచ్చాలతో తాసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఉపసర్పంచ్ మండవ రామ్మోహనరావు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, పార్టీ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండల శ్రీకృష్ణ, శీలం బాబురావు, 16 సచివాలయాల వీఆర్వోలు, డి.టి.సిహెచ్. గోపాలరావు, ఆర్.ఐ. ఈడే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పీజీఈసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 40 ర్యాంకులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులోని స్థానిక వి.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో బి.ఫార్మసీ పూర్తి చేసుకున్న 40 మంది విద్యార్థులకు ఏపీ పిజి ఇసెట్(పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్)లో మంచి ర్యాంకులు సాధించారు. ఈ పరీక్షను శ్రీ వేంకటేశ్వర విద్యావిద్యాలయం తిరుపతి వారు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్నత కళాశాలలో గాని, విశ్వ విద్యాలయంలో కాని ఎం.ఫార్మసీ చదివే అవకాశం లభిస్తుంది. విద్యార్థులు 100 లోపు 5 గురు ర్యాంకులు సాధించారని, 1000 లోపు 18 మంది విద్యార్థులు మరియు 2000 లోపు 17 మంది విద్యార్థులు ర్యాకులు సాంధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ. లక్ష్మణరావు రావు తెలిపారు. ఈ పరీక్షలో అత్యుత్తమంగా కె. సాంబయ్య-43వ ర్యాంకు, సీహెచ్.సువర్ణ-57వ ర్యాంకు, ఎం.నరసింహనాయుడు 68వ ర్యాంకు, ఎం. కుసుమ సిరి-88వ ర్యాంకు, సీహెచ్. రాంపండు-99వ ర్యాంకులు లభించాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను యాజమాన్య సభ్యులు కళాశాల చైర్మన్ డా.వి. నాగేశ్వరరావు, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ వి.సత్యనారాయణ, మరియు కో-సెక్రటరి అండ్ కరస్పాండెంట్ వి. రామకృష్ణ మరియు ఆధ్యాపకులు డా.షైక్. ఆమీనా బీ, డా.టి. ప్రశాంతి, డా.బి. మోహన్ గాంధీ, డా.టి. బాలకృష్ణ, డా.ఎ. సాయి ధాత్రి, డా. వి.రజనీ, కె.పరిమళ, వి.ఎ. వినోద్ కుమార్, టి. శ్రావణి తదితరులు అభినందించారు.

సామాన్యులకు మెరుగైన సేవలందించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రెవెన్యూ పరిధిలోని గ్రామాల ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలందించి రెవెన్యూ శాఖ ఖ్యాతిని ఇనుమడించేలా ప్రజలకు సేవలందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రిటైర్డ్ కలెక్టర్ ముక్తేశ్వరరావును కోరారు. గురువారం రెవెన్యూ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తహశీల్దార్ కె నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బుద్ధప్రసాద్, మాజీ జిల్లా కలెక్టర్ ముక్తేశ్వరరావు లు ముఖ్య అతిధులుగా పాల్గోని రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలను రెవెన్యూ సిబ్బందికి తెలిపారు. బుద్ధప్రసాద్ మాట్లడుతూ నియోజకవర్గంలో ప్రకృతి వనరుల పరిరక్షణ అంశంలో గత 5 సంవత్సరాలుగా నెలకొన్న పరిస్థితి మారాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది చట్ట ప్రకారం రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు ఇబ్బందులు లేకుండా వారికి పనులు చేసి పెట్టాలని, అలా కాకుండా చట్టాన్ని తమ చేతుల్లోనికి తీసుకుని ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని మండలి హెచ్చరించారు. ముక్తేశ్వరరావు మాట్లాడుతూ భూమికి, రైతుకి ఉన్న సంబంధాన్ని వివరిస్తూ 1425 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ, రైతులకు, ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ప్రజాదర్బార్‌లు నిర్వహించి ప్రజల మధ్యనే వారి సమస్యలను పరిష్కరిస్తే రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు, రైతులకు నమ్మకం కల్గుతుందని అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవెన్యూ సిబ్బంది ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను, విశ్రాంత కలెక్టర్ ముక్తేశ్వరరావులను మరియు రిటైర్ట్ ఆర్.ఐ కృష్ణారావులను దుసాలువా, పూల బోకెలతో ఘనంగా సత్కరించి రెవెన్యూ సిబ్బందికి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కార్పొరేట్ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల : గతంలో అంగన్వాడీ కేంద్రమంటే ఆయా బడిని, ఉప్మా బడిని అనే వారిని ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు ఉందని పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టు, పమిడిముక్కల సెక్టార్ సూపర్‌వైజర్ బి.ఉషా అన్నారు. గురువారం అగినపర్రు సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడీ పిలుస్తోంది రా.. కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిపి-1,పిపి-2 ఆంగ్లం, గణితం, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమం తో పాటు పాలు, పౌష్టికాహారం అందచేస్తున్నామని తెలిపారు. సిలబస్ ప్రకారం విద్యా అందిస్తున్నామని,కోర్సు పూర్తి అయ్యిన వారికి ధృవీకరణ పత్రాలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట మణి రాజు ఉపాధ్యాయులు షర్మిల, నాగలక్ష్మి , మామిళ్ళపల్లి, పెనుమత్స అంగన్వాడీ ఉపాధ్యాయులు, కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండలంలో రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడి తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవ వేడుకలు తహసిల్దార్ కేవీ మాధవరావు అధ్యక్షతన గురువారం జరిగాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సుమారు 1786వ సంవత్సరంలో రెవిన్యూ వ్యవస్థ ప్రారంభమైనదని అన్నారు. ఇప్పటికి 275 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని అన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, రెవెన్యూ సిబ్బంది హాజరై రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు చేతులమీదుగా కౌలు రైతులకు పంట సాగు ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు. రెవెన్యూ వ్యవస్థలో ఎక్కువగా పనిచేసి రిటైర్మెంట్ తీసుకున్న వీఆర్వో ఎస్ వి ఎస్ శర్మకు అలాగే మండలంలో ఎక్కువ సంవత్సరములు వీఆర్వో గా పని చేస్తున్న భగవంతు రావుకు రెవెన్యూ సిబ్బంది, నాయకులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అనంతరం టిడిపి నాయకులు ఎంపీడీవో టి సీతామహాలక్ష్మిని మర్యాదపూర్వకంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో దానబోయిన వెంకటనారాయణ, సప్పిడి సమీరా కిషోర్, మేడేపల్లి రవి, డిటి వాణి, ఆర్ ఐ రవికుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడి సన్నిధిలో రఘురామ కృష్ణరాజు

విశాలాంధ్ర-మోపిదేవి : శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయాన్ని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే కె.రఘురామ కృష్ణరాజు గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో ఆయనను సత్కరించారు. ఆలయ పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు ఆయనకు అందజేశారు. మండలి వెంకట్రామ్ దంపతులు రఘురామ కృష్ణరాజుకు స్వాగతం పలుకగా, మోపిదేవి, చల్లపల్లి మండల పార్టీల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, మోర్ల రాంబాబు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజా కుమార్ తదితరులు ఉన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ **ఐలా కోటేశ్వరరావు కుమారుడు ఐలా హనుమంతరావు** చాంగంటిపాడు గ్రామం, డోర్ నెంబర్ 1/132 ఉంగుటూరు మండలంలో నివాసం ఉంటున్నాను. నా ఒరిజినల్ **దాక్యుమెంట్ సర్వే నెంబర్ 488/1999 జిరాక్స్ తీసుకొనుటకు మానికొండ** గ్రామం **బండి (బైకు)మీద వెళుతుండగా మార్గమధ్యలో** దాక్యుమెంట్ పోయినది. దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌ను **9392130554** సంప్రదించగలరు.

మట్టిపల్లి సుగుణరావు, అడ్వకేట్

శిథిలావస్థలో వసతిగృహం

- నిరుపయోగంగా నాడునేడు నిధులు
- ఐదేళ్లుగా మూతే
- విద్యార్థులను హాస్టల్‌లో చేర్చేందుకు ఆసక్తి చూపని తల్లిదండ్రులు
- పట్టించుకోని పాలకులు

విస్సన్నపేటలోని శిథిలావస్థలో ఉన్న వసతిగృహం

చెత్తతో నిండిన వసతిగృహం ప్రాంగణం, కూలేందుకు సిద్ధంగా ద్వారం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గ్రామీణప్రాంత విద్యాకేంద్రంగా ఉన్న విస్సన్నపేటలో దూరప్రాంతాల నుంచి వచ్చి విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతిగృహం నిరుపయోగంగా మారింది. ఏళ్ల తరబడి దీన్ని మూసివేయటంతో శిథిలావస్థకు చేరింది. విద్యాసంవత్సరం ఆరంభమైన తరుణంలో గత కొన్నేళ్లుగా మూతబడిన వసతిగృహం ఈ ఏడాది కూడా తెరుచుకునే అవకాశం లేదని తెలియటంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే విద్యాసంస్థలకు కేంద్రంగా ఉన్న విస్సన్నపేటకు చేరుకునే వివిధ గ్రామాల విద్యార్థుల వసతి సదుపాయం కోసం ప్రభుత్వం సమీకృత వసతిగృహం నిర్మించింది. రూ.1.68లక్షల వ్యయంతో 2007లో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన మంత్రి కోనేరు రంగారావు ఆధ్వర్యంలో రెండంతస్తుల భవన నిర్మాణం చేపట్టినా, 2011లో కిందభాగం పూర్తవటంతో దీన్ని ప్రారంభించారు. మొత్తం 400 మంది బీసీ, ఎస్సీ విద్యార్థులకు ఇక్కడ వసతి సదుపాయం కల్పించారు. పది గదులు, కిచెన్, డైనింగ్ తదితర సదుపాయాలతో రూపొందిన ఈ భవనంలో ముగ్గురు అధికారులు, మరో ముగ్గురు కాపలాదారులు, వంట, ఇతర పనుల నిమిత్తం మరో ఆరుగురు సిబ్బందిని నియమించారు. నాటి నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతూ, తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్నారు.

మూసివేతకు గురై...

2019-20 విద్యాసంవత్సరంలో కరోనా కారణంగా వసతిగృహాన్ని అధికారులు మూసివేశారు. అప్పటివరకు అక్కడ ఉంటున్న విద్యార్థులందరినీ ఇళ్లకు పంపివేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ వసతిగృహాన్ని తెరచి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాలేదు. ఇక్కడి అధికారులు సిబ్బంది మొత్తాన్ని ఇతర ప్రాంతాలకు బదిలీ చేసి, కేవలం ఒక అధికారి, ఇద్దరు కాపలా వ్యక్తులను మాత్రం ఇక్కడ ఉంచారు. సుమారు ఐదేళ్లుగా మూతబడి ఉన్న భవనంలో ప్రస్తుతం విద్యార్థుల అవసరాలకు నిర్మించిన స్నానాల గదులు శిథిలమయ్యాయి. వర్షపునీరు స్లాబ్ నుంచి కారుతోంది. ఫ్యాన్లు, లైట్లు అసంపూర్తిగా ఉన్నాయి. ద్వారాలు దెబ్బతిన్నాయి. విద్యుత్, తాగునీటి సదుపాయాలు సైతం పనిచేయని పరిస్థితి నెలకొంది.

నాడు-నేడు...పని కాలేదు....చూడు...

గత ప్రభుత్వం విద్యాసంస్థలను ఆధునీకరిస్తున్నామంటూ పెద్దమొత్తం నిధులు కేటాయించింది. దీనిలో భాగంగా విద్యార్థులకు అవసరమైన వసతిగృహాలను సైతం అందంగా రూపుదిద్దుతామంటూ ప్రకటనలు చేసింది. విస్సన్నపేట సమీకృత వసతిగృహం ఆధునీకరణ చేస్తున్నామని ప్రకటించిన ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై ఇంజినీరింగ్ విభాగంతో అంచనాలు రూపొందించింది. పూర్తిస్థాయి సదుపాయాల కల్పనకు సుమారు రూ.26లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించింది. గృహాన్ని పూర్తిస్థాయి మరమ్మతులు చేసి, తమకు సదుపాయం కల్పిస్తారనుకున్న విద్యార్థులకు నిరాసే ఎదురైంది. నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించిన అధికారులు పనులు మాత్రం చేపట్టకపోవటంతో ఇప్పటికీ మూసివేత దశలోనే కొనసాగుతోంది. పేద కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రకటించిన స్థానిక శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఈ గృహాన్ని పరిశీలించి, తెరిపించేందుకు చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభిస్తాం...కానీ ప్రవేశాలు లేవు

ప్రస్తుతం మరమ్మతులకు గురైన భవనాన్ని బాగుచేసి, ప్రారంభించనున్నామని సమీకృత వసతిగృహం అధికారి మల్లిఖార్జునరావు తెలిపారు. ప్రస్తుతం ఇది ఉన్న పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. త్వరలో భవన మరమ్మతులు చేపట్టేందుకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మరమ్మతు పనులు పూర్తయితే మినహా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించలేమని ఆయన అన్నారు.

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు కలెక్టర్ ఢిల్లీరావు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ను గురువారం గవర్నర్‌పేటలోని ఆయన కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రిగా పవన్ కళ్యాణ్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో పాటు దేశానికి పట్టుగొమ్మలైన పల్లెలు, పల్లె ప్రజల అభివృద్ధికి వీలుకల్పించే శాఖలకు సారథ్యం వహించిన శుభసందర్భంలో పవన్ కళ్యాణ్‌ను జిల్లా కలెక్టర్ దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి నారాయణకు ఏపీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (కార్పొరేషన్): మంత్రి నారాయణ కు ఏపీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. గురువారం మంత్రిని కలిసి పులగుచ్ఛం ఇచ్చి అభినదనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఏమైనా సమస్యలు ఉన్న నేరుగా కలిసి తెలియజేయాలని, వెంటనే ఉద్యోగుల సమస్యలని పరిష్కరిస్తామని తెలియజేశారు. దీని పై ఎంప్లాయీస్ అసోసియేషన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కే. వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు సత్తార్, జనరల్ సెక్రటరీ పీ. మోహన్ బాబు, ట్రెజరర్ వెంకట కృష్ణ, అసోసియేట్ ఉపాధ్యక్షులు :- హరి దాసు, జోనల్ ప్రెసిడెంట్ వసీం బేగ్, సభ్యులు రంగ ప్రసాద్ , మధుసూదన్, వెంకట రావు, రమణ మూర్తి, తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

పొలంపల్లి డ్యామ్‌లు మరమ్మతులు చేయండి : ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలం పోలంపల్లి దగ్గర మున్నేరు పాత ఆనకట్టకు పడిన గండి గురించి ఇరిగేషన్ మినిస్టర్ నిమ్మల రామానాయుడుకి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విజయవాడ లోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో ఆ ప్రాంత రైతులతో కలిసి వెళ్లి సమస్యను వివరించారు. వెంటనే మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను విని సానుకూలంగా స్పందించిన ఆయన తగు చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ గంగయ్య, ఇరిగేషన్ డిఈ రామకృష్ణ, నాయకులు వేగినేటి గోపాలకృష్ణ , యార్లగడ్డ విశ్వనాథం, పొన్నం బాలాజీ, చల్లా తులిశారావు, నేలవెల్లి సిద్ధార్థ, మువ్వా చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

గుబాళించిన సినీస్వర సుమ సౌరభం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి సినీ స్వర సుమ సౌరభాలను గుబాళింప చేస్తూ సాగింది. సినీ సంగీత వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు జరిగిన ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులుగా అమలారాణి, జాస్తి కృష్ణ సింధు, కాకొల్లు డేవిడ్ రాజు, పల్లెకొండ శ్రీనివాసరావు, మారేపల్లి జోషి, జి ఉమా మహేష్ లు ఈశా మహేశా, విన్నానులే ప్రియా, ఈ మధుమాసంలో, దోర వయసు చిన్నది వంటి పలు చిత్రాలలోని ఇత్యాది పాటలను భావ రసభరితంగా సినీ సంగీత స్వర రసానుభూతిని కలిగిస్తూ పాడి వినిపించారు.

ఇంతియాజ్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తెలుగు దేశం పార్టీకి ఇంతియాజ్ సేవలు చిరస్మరణీయమని టీడీపీ సీనియర్ నాయకులు చెన్నుపాటి శ్రీను అన్నారు. గురువారం పెజ్జోనిపేటలో సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ మూడో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నుపాటి శ్రీను, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. ఎస్. బేగ్ హాజరయ్యారు.ముందుగా ఇంతియాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఇంతియాజ్ సేవలు ఎంతగానో ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి ఉపయోగపడి,పార్టీ ఉన్నత స్థాయికి చేరుకునేందుకు సహాయపడ్డాయని కొనియాడారు. టిడిపి కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించి పార్టీ బలోపేతం కోసం కృషి చేసారని కొనియాడారు. ఇంతియాజ్ పార్టీ కి చేసిన సేవలు మెచ్చి అతని సోదరుడు ఫయాజ్ హుస్సేన్, స్నేహితులు దుర్గా, దుర్గారావు, రాజేశ్వరి, ప్రసాద్, ప్రభ, సాయి, పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఇంతియాజ్ అసయాలను ముందుకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ నందకు మారి, కొట్టేట్టి హనుమంతరావు, ముజీబ్, జలాల్, కొండ, కరీం, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

ఎన్.టి.ఆర్.జిల్లా గాంధీనగర్ జయరామ్ థియేటర్ ప్రక్కన సుందరమ్మ వీధి, డోర్ నెం. 26-23-2 విజయవాడ కాపురస్తుడు **తటవర్తి రవిచంద్ర (లేటు), తండ్రి శ్రీమన్నారాయణ మూర్తికి** సంబంధించిన ఒరిజినల్ ఖాళీ నివాస స్థలం **డాక్యుమెంట్ నెం. 620/1995, ది. 18-07-1995** గుంటూరు జిల్లా మంగళగిరి మండలం, పెదకాకాని పరిధిలో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ ది. **15-6-2024 నాడు** మా ఇంటివద్ద నుండి దగ్గరలో ఉన్న నాగేశ్వరరావు స్టోరు ప్రక్కన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయింది. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకుగాని లేక **సెల్ నెం. 9703777399**కు తెలుపగలరు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): చెడునడత కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు కలిగి ఉండి విధులలో అలసత్వం వహించిన హెడ్ కానిస్టేబుల్‌ను సీపీ పిహెచ్‌డి రామకృష్ణ సస్పెండ్ చేశారు. నున్న పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎన్.నాగరాజు సక్రమంగా విధులు నిర్వహించకుండా రౌడీ షీటర్లు, గంజాస్మగ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకుని వారితో కలిసి మద్యం సేవించడం వంటివి చేస్తున్నాడని, నడిరోడ్లపై పార్టీలు చేసుకుంటూ విధులపట్ల నిబద్ధత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అలసత్వం ప్రదర్శిస్తున్నాడు అని వచ్చిన సమాచారం మేరకు విచారించిన అనంతరం పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామ కృష్ణ హెడ్ కానిస్టేబుల్ ఎన్.నాగరాజును సస్పెండ్ చేశారు. చెడునడత కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు కలిగి ఉండటం, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, అటువంటి వారిపై చర్యలు తప్పవని, ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఈ సందర్భంగా అధికారులను సిబ్బందిని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

గంజాయి అమ్మితే కేసు నమోదు

విశాలాంధ్ర-గంపలగూడెం: గంపలగూడెం మండలం నెమలి గ్రామములో గంజాయి విక్రయిస్తున్న మనుబోలు ఏడుకొండలు, గుణశేఖర్, ఆదిమళ్ళ వీరబాబు, గుంటి గోపీచంద్ మరొక జువైనల్ అదుపులోకి తీసుకొని వారిపై గంపలగూడెం ఎస్సై శ్రీను గురువారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు అధికారైన తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ నభి కేసును దర్యాప్తు చేసి ముద్దాయిల వద్ద నుండి రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ముద్దయిలలో జువైనల్ విజయవాడ హోంకు, మిగిలిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: సూర్యారావుపేట సెక్షన్, మాచవరం సబ్ స్టేషన్, 11కేవీ దాసాంజనేయ, మాచవరం ఫీడర్ల పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుండి10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి. వి.సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు: మాచవరం, బీఆర్‌టీఎస్ రోడ్, క్యాన్సర్ హాస్పిటల్ ఏరియా, ఏలూరు రోడ్, నార్లవారివీధి, కుటుంబరావు వీధి, బుల్లెమ్మ వీధి, కాటూరివారి వీధి, దానయ్య వీధి, పోతినేని వారి వీధి, అక్కుల్ల తాతయ్య వీధి, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మాచవరం రైవస్ కాలువ కట్ట ఏరియా, పడవలరేవు, బీఆర్‌టీఎస్ రోడ్ నుండి మాచవరం ఆంజనేయ స్వామి గుడి మధ్య ఉన్న ఏలూరు రోడ్ వైపు ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడుతుందని పేర్కొన్నారు. అలాగే గుణదల పడవలరేవు ఏరియా, పిచ్చమ్మ తల్లి గుడి మొత్తం ఏరియా, మాచవరం రెవిన్యూ కాలనీ అన్ని లైన్‌లు, మాచవరం గ్రంధాలయం ఏరియా, మాచవరం డౌన్ కొండవైపు ఏలూరు రోడ్ ఏరియా, కార్మికనగర్ కొండ ప్రాంతం మొత్తం, యారం వారి వీధి, యెలిశేల వారి వీధి, వాటర్ ట్యాంక్ రోడ్, ప్రతిభానికేతన్ రోడ్, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వివరించారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలో కొన్ని రోజులుగా ప్రమాదకరమైన వాంతులు, విరోచనాలతో ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్‌లలో చేరుతున్నారని, మునిసిపల్ అధికారులు తక్షణమే ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీపీఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పట్టణశివారులోని పాలేరు నదిఒడ్డున తాగునీటి రిజర్వాయర్‌ను గురువారం సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి భయంకర వాంతులు, విరోచనాలు ట్రీట్మెంట్ కోసం ఇస్తున్న మందులకు అదుపులోకి రాకపోవడంతో స్థానిక హాస్పిటల్స్ వారు మెరుగైన వైద్యం కోసం విజయవాడకి తరలిస్తున్నారు. దీనితో కొందరు ప్రైవేటు హాస్పిటల్స్‌కి ప్రాణభయంతో వెళ్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికే మండలంలో, పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులలో నిల్వ ఉన్న నీటిలో పలు దోమలు, కీటకాల నివారణ మందులను మునిసిపల్ అధికారులు సకాలంలో పిచికారి చేయాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలం, పట్టణాలలో తాగునీరు సప్లయి సందర్భంగా నిల్వ ఉంచే వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేసి, బ్లీచింగ్ చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. మురికి నీటిలో ఉన్న వాటర్ సప్లయి పైపులు లీక్‌లతో ఆ మురికి నీరే ప్రజలకు అందటంతో ప్రమాదకరమైన వ్యాధులను చవిచూడాల్సి వస్తుంది. మునిసిపల్ అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్యం, డ్రింకింగ్ వాటర్‌పై తక్షణమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి నివారణ మందులను అందుబాటులో ఉంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీలో అక్రమాలపై విచారణకు అదేశించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైసిపి హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం మోసాలకు అక్రమాలకు వేదికగా మారిపోయిందని, తిరుమలలో జరుగుతున్న అన్యాయాలను నిలదీసే హక్కు భక్తులకు లేకుండా పోయిందని గతంలో వున్న యాజమాన్యం ఈ.ఓ ఆధ్వర్యంలో జరిగిన అన్ని రకముల అవినీతి, అక్రమాలపై ప్రభుత్వము వెంటనే సిబిసిఐడి విచారణ గాని మాజీ న్యాయమూర్తితో న్యాయవిచారణ జరిపించాలని తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తిరుమలలో తాను వెంకటేశ్వరస్వామి భక్తుడనని నా ప్రాణాలు కాపాడిన వెంకన్న పేరుతో గతంలో జరిగిన మోసాలను అన్నింటిపై చర్యలు తీసుకుంటానని చెప్పటం చాలా సంతోషదాయకమైన విషయమన్నారు. తిరుమలలో మద్యం, సిగరెట్లు, గంజాయి లాంటి పదార్థాలు ప్రస్తుతం విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, అదే విధంగా టి.టి.డి విజిలెన్స్ అధికారులు అక్రమ ఆర్జనలకు కొమ్ముకాసి కొండపైన చిరు వ్యాపారులకు అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ అవినీతికి నిలయంగా తిరుమలను తయారు చేశారన్నారు. టి.టి.డి ఎన్నో కుంభకోణాలకు, మోసాలకు నిలువుదోపిడీలకు అడ్డాగా మారిపోయిందని దర్శనాలు కొన్ని ఆన్‌లైన్ జరుగుతున్నా అవినీతి మార్గములో క్యాష్ లైన్లోనే జరిగాయని, టి.టి.డి అధికారుల అండదండలతో ఎక్కువ మొత్తానికి విక్రయించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్‌లో గతంలో ప్రతి ఏటా 150 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే ఇటీవల ఏకంగా 1,500 కోట్లకు పెంచారని ఎవరి అనుమతితో ఆమోద ముద్ర వేశారో విచారణ జరపాలన్నారు. స్విమ్స్ హాస్పిటల్ లో రెనోవేషన్, మెయింటెనెన్స్ పేరుతో సుమారు 200 కోట్ల రూపాయలను కేటాయించిన పనులపై దృష్టి సారిస్తే నమ్మలేని నిజాలు భారీ అవినీతి కుంభకోణం వెలుగులోకి వస్తాయని, అవినీతి అక్రమాలు వెలుగులోనికి వస్తాయని అందుకు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి న్యాయ విచారణకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేవూరి శ్రీధర్‌రెడ్డి,బి.సి. సంఘం (చేనేత) నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): చిట్టినగర్‌లో వేంచేసియున్న శ్రీపద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీవేంకటేశ్వర స్వామి వారి త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 21వ తేది శుక్రవారం నుంచి 25 తేది వరకు నిర్వహించనున్నట్లు అలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు తెలిపారు. ఈ మేరకు ఆయలంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆలయ కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తిరుపతి టీటీడీ వేద విశ్వవిద్యాలయం, అసిస్టెంట్ ప్రొఫెసర్ మురికిపూడి మణిదీప్ కుమార్, ప్రధాన అర్చకులు వినుకొండ రత్నమాచార్యులు, శ్రీనివాసులగోపాల్ అధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి 12.30"ని వరకు, సాయంత్రం 6 నుండి 8.30"ని వరకు ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయకార్యదర్శి పొట్నూరి రాజా, పిళ్ళా విజయ్ కుమార్, గూడేల రామకృష్ణ (ఆర్కే), మజ్జి శ్రీనివాసరావు, పోతిన ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జనార్ధన్‌కు నాయిబ్రాహ్మణుల వినతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్‌ని లింగాలలో నాయి బ్రాహ్మణ సమస్యల పైన గురువారం కలవడం జరిగింది వారికి నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. వారు స్పందిస్తూ మీసమస్యలు పరిష్కరిస్థానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు ఎమ్మెల్సీ ని కలిసి శాలువా కప్పి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ప్రసాదాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కొలిపాక బ్రహ్మం కొలిపాక నాగేశ్వరరావు ఏలూరి. శ్రీను. ఏలూరు కృష్ణ ఉప్పు వెంకటేష్. లక్ష్మి ణ రావు.తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా RACPC-II, డి.నెం.59-13-4, ఘంటశాలవారి వీధి, గాయత్రినగర్, విజయవాడ-520008. ఫోన్: 0866-2469118

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యథాతథ స్థితి"లో వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనము లోన్ ఖాతాకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది. 1.మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టపరమైన రిప్రజెంటేటివ్ భార్య శ్రీమతి పి. మౌనిక గారికి బ్యాంక్ యొక్క అధీకృత అధికారి నోటీసు ఇచ్చినారు 2. శ్రీ పి. నారాయణ స్వామి ఋణగ్రహీత ది.16-06-2023న మరణించినారు, కావున మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టపరమైన రిప్రజెంటేటివ్‌గా శ్రీమతి పి.మౌనిక గారు ఉన్నారు.

క్ర. నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వు ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహన వివరములకు సంప్రదించవచ్చు
1	శ్రీ పూజారి నారాయణ స్వామి ఋణగ్రహీత (మరణం: 16-06-2023) 2. మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టపరమైన రిప్రజెంటేటివ్-భార్య శ్రీమతి పూజారి మౌనిక అకౌంట్ నెం. 41613200294 బ్రాంచి: కంకిపాడు (1410)	Maruti Breeza Smart Hybrid VXI 1.5L 5MT AP 39 RY 3499 / 2022 / Petrol / ENGINE NO. K15CN9167101	Rs.7,30,000/- Rs.73,000/-	12.00 NOON to 2.00 PM	9182971727 Ratnam Sai

ఇ-వేలం తేది మరియు సమయం: 28-06-2024, మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌దే మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. (5) వాహనం పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. (6) ఇతర వివరములకు అధీకృత అధికారి, SBI, RACPC-II Branch, విజయవాడ, ఫోన్: 0866-2469121 నందు మరియు ఇ-వేలం కొరకు please visit www.mstcecommerce.com నందు సంప్రదించగలరు. పార్కింగ్ అకౌంట్ నెం:37608376732, IFSC కోడ్: SBIN0021017, RACPC-II, గాయత్రి నగర్ బ్రాంచి, విజయవాడ.

గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మొబైల్ నెం:9182971727ను సంప్రదించగలరు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. **నియమ నిబంధనలు వర్తిస్తాయి.**

తేది: 20-06-2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, SBI, RACPC-II, విజయవాడ

CHANGE OF NAME

I, **PALLAVI GOGRI** (Old Name), **W/o. MAYANK DEEPAK GOGRI,** resident of D.No. 40-25-43, Flat-9, Hemalatha Enclave, Patamatalanka, Vijayawada, NTR Dist- 520010, A.P. I have Changed my name as **PALLAVI MAYANK GOGRI** (New Name), **W/o. MAYANK DEEPAK GOGRI** Henceafter my name is Known as **PALLAVI MAYANK GOGRI** (New Name), **W/o. MAYANK DEEPAK GOGRI** for all purposes.

In the Court of the II Addl Senior Civil Judge at Vijayawada

I.P. 59/2023

Between :
Shaik Ahamed - Petitioner
And
1. Navakar Impex, Rep., by its Proprietor Chandan Sing, Hindu, Aged about 38 years, D.No. 4-1-155, Sant Kabir Road, Rajkot - 360003, Gujarat.
2. M/s. Satyam Sales, Rep.by its Proprietor, 3rd Flr, Silver Mount Complex, Pedak Road, Rajkot, Gujarat - 360003.
3. Sivagiri Jewellers, Rep. by its Proprietor Mukhesh, Building No.60, 2nd Floor, Srinathji Building, 3rd Boiwada, Bhuvaneshwar, Mumbai - 400002, Maharashtra.
4. Nichy Bangles, Rep. by its Proprietor Dinesh, 24 Swamy Narayan Building, 1st Floor, Shop No.76, 3rd Bhoiwada, Mumbai - 400002, Maha Rashtra.
5. Maa Ambe, Rep. by its Proprietor Dilip Dewasi, D.No.11-42-69, Shop No.17, 1 Floor, Kothamasu Complex, Ramgopal Street, 1 town, Vijayawada - 520001.
- Respondents 1 to 5

ఈ నెంబరు **I.P.59/23**లో సదరు రెస్పాండెంట్స్ **1 to 5**కు ఎన్నిసార్లు కోర్టుద్వారా నోటీసులు పంపిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపర్ పబ్లికేషన్‌కు ఆర్డర్ పాస్ చేసియున్నారు. సదరు **R1 to R5** ది. **24-6-2024**వ తేదీన ఉ॥ **10.30** ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న తెలుసుకొనవలెను. లేనియెడల వారి పరోక్షమున **I.P.59/2023** తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియబేయుటమైనది.

వాయిదా : **24-6-2024**

Nutakki Udaya Kumar, Battina Neeraja, Advocates, Labbipet, VJA -520010.

PUBLIC NOTICE

This is to inform that M/s.BHARAT PETROLEUM CORPORATION LTD., (BPCL) is proposing to establish a Retail Outlet in an extent of 560-069 Sq.mts or 669-837 Sq.yds of site situated in R.S.No.22, 22/1B & 22/3 ,Plot Nos. 10 & 11, bearing Door Nos. 40-6/2-10 and 40-6/2-11, at Mogalrajapuram, Vijayawada Town, Vijayawada East Mandal, which is within the limits of Vijayawada Municipal Corporation and within the jurisdiction of Patamata Sub Registry, NTR Dist., within the following boundaries. North: Corporation Road called as A.S. Ramarao Road; South: Plot No.12 belongs to Gaddam Jhansi Lakshmi; East: Property of Kanakamedala Seshagirirao and others; West: 33-0 ft wide Road. Therefore, the General Public is hereby called upon that if any person(s) having any claim or right, title, possession or interest etc., on the schedule land should submit his / her written objections(s) along with supporting documents to the under signed within 10 days from the date of publication by way of Registered Post with Ack. due. Subsequent claims if any will not bind the BPCL.

TERRITORY MANAGER (RETAIL)
VIJAYAWADA BHARAT PETROLEUM CORPORATION LIMITED, KONDAPALLI DEPOT (TOP)
PINAPAKA VILLAGE AND POST
VIJAYAWADA – 521 228, NTR DIST., ANDHRA PRADESH. ✆ 9446479076

PUBLIC NOTICE

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT JAGGAIAHPETA

O.S.No.68 of 2023

Between:-
Ramavath @ Gugulothu Krishna Veni ---- Plaintiff
And
Ramavath Rambabu ---- Defendant

To : Sri Ramavath Rambabu son of Late Deepla Naik, Sugali, S.T. Kamakotinagar, Kothuru Tadepalli, D.No.3-20, Vijayawada Rural, N.T.R.District, A.P.

Whereas the above named plaintiff has instituted suit against you to dissolve the marriage performed on 26th February, 2015 by a decree of divorce and the above suit is posted for your appearance on 6th May, 2024, You may appear before this Court on **24th June, 2024 at 10-30 AM** and file your objections if any. Failing with the matter will be decided in your absence.

Hearing Date :24th June, 2024

// By order of Court//

Sri G. Srinivasa Goud, Advocate
Jaggaiahpeta-521175
Cell: 9640412189, 6304821075

కేఎఫ్‌సీ క్రిస్పీ డేస్ మళ్లీ ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): ఈ ఏడాది అత్యంత చక్కని సమయం కేఎఫ్‌సీ లిమిటెడ్ పిరియడ్ క్రిస్పీ డేస్ ఆఫర్‌తో మళ్లీ తిరిగి వచ్చింది. ఈ నెల 30 వరకు మాత్రమే జారీలో ఉండే ఈ ఆఫర్‌తో 40 శాతం వరకు ఆదా చేసుకోండి. రూ.299లకు లభించే ఐకానిక్ హాట్ అండ్ క్రిస్పీ లెగ్ పీస్‌లు, హాట్ వింగ్స్ వంటి అత్యుత్తమ, ఫింగర్ లికిన్ కేఎఫ్‌సీ ఫేవరెట్ 8 చికెన్ ముక్కలు పొందండి. డైన్ ఇన్ లేదా కేఎఫ్‌సీ యాప్ ద్వారా ఆర్డర్ చేసి, ఉచిత డెలివరీని ఆస్వాదించేందుకు, డ్రూల్ వర్తీ క్రిస్పీ డేస్ ఆఫర్ పొందేందుకు మీ సమీపంలోని కేఎఫ్‌సీ రెస్టారెంట్‌కు వెళ్లండి.

పేటీఎంతో భాగస్వామ్యం చేసుకున్న శాంసంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, శాంసంగ్ వాలెట్ పై విమాన, బస్సు, సినిమా, ఈవెంట్‌ల టిక్కెట్ బుకింగ్‌లను, భారతదేశపు ప్రముఖ చెల్లింపులు, ఆర్థిక సేవల పంపిణీ సంస్థ పేటీఎం బ్రాండ్ ను కలిగి ఉన్న ఒన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ప్రారంభించింది. శాంసంగ్ వాలెట్ ద్వారా నేరుగా సౌకర్యవంతమైన, ఇంటిగ్రేటెడ్ బుకింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా వినియోగదారుల సౌకర్యాన్ని మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. పేటీఎం ద్వారా విస్తృత శ్రేణి సేవలకు ప్రాప్యతను ఇది సులభతరం చేస్తుంది.

అమ్రిత సాయిలో పాలిటెక్నిక్ ఇండక్షన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 2024 లో జాయిన్ అయిన విద్యార్థుల కు పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు,తల్లితండ్రుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ కళాశాలలో పాలిటెక్నిక్ కోర్స్ లో 4 బ్రాంచులు ఉన్నాయని,పాలిటెక్నిక్ కోర్స్ తో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఈ టెక్నికల్ కోర్స్ లో మంచి ప్రణాళికతో పాటు, కళాశాలలో ఉన్న ప్రయోగశాలల ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిచుకోవాలని, తద్వారా విజయం సాధించవచ్చునని తెలిపారు. పాలిటెక్నిక్ లో సబ్జక్ట్ పాఠ్యాంశాల ప్రాముఖ్యతను, కళాశాల విధి విధానాల ను తల్లితండ్రులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్. శశిధర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొంద వచ్చని, పాలిటెక్నిక్ కోర్స్ తో గవర్నమెంట్ సంస్థలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని,ఇండియన్ ఆర్మీ, రైల్వే, ఎయిర్ లైన్స్ , ఇరిగేషన్, ట్రాన్స్ కో,సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు కూడా పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అఫ్ అకడమిక్స్ డాక్టర్ పి. చిరంజీవి, డైరెక్టర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎం. శ్రీదేవి, పాలిటెక్నిక్ అధ్యాపకులు, విద్యార్థులు తల్లితండ్రుల సందేహాలను నివృత్తి చేసారు. కళాశాల అన్ని విభాగాల అధిపతులు,అధ్యాపకు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నందిగామ: మధ్యాహ్న భోజనం పథక కార్మికుల సమస్యల పరిష్కరించాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి సిఐటీయు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను యధాతధంగా కొనసాగించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారు. వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలే. కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజు కూ పెరుగుతున్నాయి. మౌలిక సదు పాయాలు సక్రమంగా లేకపోయినా, ప్రభుత్వం నుండి బిల్లులు సకాలంలో రాకపోయినా అప్పులు తెచ్చి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంట చేసి పెడుతున్నారు. అనేక సంవత్సరాలుగా దీనినే నమ్ముకుని జీవిస్తున్నారు. అయితే నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను పని నుండి తొలగిస్తామని అక్కడక్కడ కొందరు మాట్లాడుతున్నారు. అనేక సంవత్స రాలుగా ఇబ్బందులకోర్చి పని చేస్తున్న కార్మికులను తొలగించడం సరైనది కాదని, పాత వారినే నందిగామ నియోజకవర్గంలో కొనసాగించాలని కోరుతున్నాము. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెనూ రేట్లు పెంచేలా తమరు ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ , సిఐటీయు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, వేల్పుల ఏసోబు,కరి వెంకటేశ్వరరావు, హుస్సేన్,సుశీల.నాంగేంద్రం, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

అవసరార్థపు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-విజయవాడ: దివ్యాంగులకు (విభిన్న ప్రతిభావంతులు) అంగవైకల్యం శాపం కాకూడదని అట్టివారిని ప్రేమతో ఆదరించి వారికి అవసరమైన ట్రైసైకిల్లు ,పరికరాలను, కృత్రిమ అవయవాలను ఏర్పాటు చేయటం అభినందనీయమైన సేవ అని లయన్స్ జిల్లా గవర్నర్ జేఎస్‌శంకర్ గుప్తా, లయన్స్ డిజిగ్నేటెడ్ అంబాసిడర్ వేముల హజరత్తయ్య గుప్తా, మాజీ గవర్నర్ దుర్గా మల్లేశ్వరరావులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ వారు తటవర్తి వరలక్ష్మి సూర్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యతో ఆర్టీసీ కాలనీ ఒకటో లైన్‌లోని ట్రస్ట్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఐదుగురు దివ్యాంగులకు ట్రై సైకిల్‌లు, 20 మందికి వినికిడి సమస్య ఉన్న వారికి వినికిడి మిషన్లు అందచేయడం చక్కని సేవ అన్నారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కె రామలింగేశ్వర రావు, రవీంద్ర కుమార్లను, దాత విలాన్ బనియన్స్ అధినేత తడవర్తి సూర్యనారాయణను ప్రశంసించారు. ఈ సందర్భంగా హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ తను జిల్లా గవర్నర్ వాసవి క్లబ్లకు పనిచేసినప్పుడు 108 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు తయారు చేయించి ఇప్పిస్తే వారి కళ్ళలో చూసిన ఆనందం మరువలేనిదన్నారు. మనం చేసే సేవలు లబ్ధిదారుడికి ఉపయోగపడడమే కాక సంతృప్తినిచ్చేదై ఉండాలన్నారు. ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ అనేక సేవా కార్యక్రమాలతో ట్రస్ట్ నిలుస్తుందని అన్నారు. లైన్స్ క్లబ్ సభ్యులు కొత్తమాసు రామ్ కుమార్ ఐ.నాగేశ్వరరావు, గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే.

విశాలాంధ్ర- కంచికచర్ల: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లో ని కంచికచర్ల మండల%శీ% లోని మున్నలూరు మొగులూరు గ్రామంలో అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్ లోగ్రాడ్యుయేషన్ డే సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగినది. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో, సూపర్వైజర్ కరీమ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, లబ్దిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తల్లిదండ్రులు సహకారం అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తక్కువ సమయంలో అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల ను నేర్పించి నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థినిలకు భోజన ప్లేట్లను వితరణ

విశాలాంధ్ర- కంచికచర్ల: స్థానిక అరుంధతి కాలనీ కి చెందిన శేషం రవి, కిషోర్ వారి సొంత నిధులు వెచ్చించి వీరి తండ్రి అయిన శేషం వెంకట్రావు (లేటు) పేరుమీద జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యని అభ్యసించుతున్న 100 మందివిద్యార్థినీలకు భోజనం ప్లేట్లును టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు చేతుల మీదగా విద్యార్థినిలకు గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబుమాట్లాడుతూ విద్య పట్ల మక్కువ తో ప్రతి విద్యార్థిని ,విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని కోగంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేషం కనకరత్నం, శేషం ప్రభ రాణి ,నగరికంటి ఏసోబు, కొండూరు శరత్ కుమార్,జల్లి విల్సన్ రాజు, శ్రీను, పల్లె పోగు ప్రకాష్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పి సుబ్బారెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గడచిన ఐదు సంవత్సరాల కాలంలో కేజీ నుంచి పీజు వరకు ప్రభుత్వ విద్య ధ్వంసమైందని, దానిని సంస్కరించి, బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.రాజశేఖర్, ఎం. వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గడచిన ఐదు సంవత్సరాల కాలంలో చేసిన నిరంకుశ, అప్రజాస్వామిక, పాలనను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవటంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించాలన్నారు. ప్రత్యేక హోదా ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం మాట తప్పడం వలన రాష్ట్రానికి రావలసిన కంపెనీలు, పరిశ్రమలు వెనక్కి వెళ్ళటం వలన రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం జరిగింది అన్నారు.రాష్ట్రవ్యాపితంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస వసతులు లేక విద్యార్థులు చాలా బాధలు పడుతున్నారన్నారు. ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక సమస్యలు పరిష్కారం కాలేదు. సరపడా అధ్యాపక పోస్టులు లేక చదువులు ముందుకు సాగడంలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థుల సమస్యలు వర్ణణాతీతం. మెస్ ఛార్జీలు సరిపోక, మెనూ అమలు కాకపోవడం వలన, సంక్షేమ రంగంలో అనేక పోస్టులు ఖాళీగా ఉండటం వలన వారి చదువులు ముందుకు పోవడంలేదు. కనుక రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి, విద్య, ఉపాధి రంగాల్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాం.

రాష్ట్ర వ్యాపితంగా లక్షలాధిమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక బయట ప్రాంతాలకు వలసలు పోతున్నారు.నూతన ప్రభుత్వం కే.జి. నుండి పి.జి. వరకు ఉచిత విద్యను ప్రభుత్వం అందించాలి.పాఠశాలలను టీచర్ల పోస్టులను కుదించే 117 జి.ఓ.ను రద్దు చేయాలి,3,4,5 తరగతుల విలీనమును నిలిపివేయాలన్నారు.కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీని ఆపాలి. ఫీజుల నియంత్రణ చట్టం తెచ్చి అమలు చేయాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలో 25% రిజర్వేషన్లు అమలు చేయాలి. రాష్ట్ర వ్యాపితంగా ఖాళీగా ఉన్న 30 వేల టీచర్ల పోస్టులతోటి మెగా డియస్సీ ప్రకటించాలన్నారు.జగన్ ప్రభుత్వ నీరుగార్చిన ఎయిడెడ్ విద్యా వ్యవస్థను పున:ప్రారంభించాలి. దానికి నిధులు అధికంగా కేటాయించాలి.ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించాలన్నారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైస్కూల్ ప్లస్‌లో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి,యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలి.సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచాలి. ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేయాలి.నీట్-2024 తప్పిదాలపై మోదీ ప్రభుత్వం భాధ్యత వహించాలి. మరలా పరీక్షలు నిర్వహించాలి.రాష్ట్రవ్యాపితంగా ఖాళీగా ఉన్న 1300 కోట్లు ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.రాష్ట్రవ్యాపితంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.కె.జునైత్ భాషా, సహాయ కార్యదర్శి యం.సునీల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హెచ్.లోకేష్, రాష్ట్ర కోశాధికారి యస్.కె. జాకీర్, రాష్ట్ర నాయకులు మానస, యం. ప్రసన్న, సిసింద్రీబాబు, షారుక్, ఆసీద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కఠారి ఈశ్వర్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బైయావారి వీధిలోని కఠారి స్వగృహంలో ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వైసిపి, బిసి, ఎస్సీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో గురువారం జరిగాయి. టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేక్ కట్చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎందరో పేదలకు సేవలందిస్తున్న భువనేశ్వరి సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్కుమార్, నాదెళ్ల వెంకట నరసయ్య, మేకా పెద్దబ్బాయ్, షేక్ నబీఘోరీ, గుత్తికొండ వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ మదుసూధనరావులు పాల్గొన్నారు.

గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులు తనిఖీ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం విమానాశ్రయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గన్నవరం విమానాశ్రయ విస్తరణ పనులపై గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ,జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అనంతరం విమానాశ్రయ విస్తరణలో భాగంగా లబ్ధిదారుల కు కేటాయించిన పలు ప్రాంతాల్లో ప్లాట్లను పరిశీలించారు.

పీహెచ్‌డీలో రేవతికి అత్యధిక గ్రేడ్ పాయింట్లు

విశాలాంధ్ర-ఘంటశాల: శ్రమ నీఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుందనీ ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి పరదిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సస్యరక్షణ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డా. కలపురెడ్డి రేవతి నిరూపించారు. బాపట్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం 56 వ స్నాతకోత్సవం సందర్భంగా పి.హెచ్.డి.లో సస్యరక్షణ శాస్త్రవేత్త డా. కె.రేవతి అందరికంటే అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించినందుకు ఒక బంగారు పథకం, మహిళలలో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధికంచినందుకు గానూ మరోక బంగారు పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రెండు బంగారు పథకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా. పి. శ్రీలత అభినందిస్తూ మీరు మరిన్ని మెడెల్స్ సాధించాలనీ ఆకాంక్షించారు. అలాగే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డా.జి కృష్ణవేణి, విస్తరణా శాస్త్రవే డా.వి.నవీన్, ఉద్యాన శాస్త్రవేత్త డా. మంజువాణి తోటి శాస్త్రవేత్త బంగారు పథకాలు తీసుకున్నందుకు అభినందించారు. డా.రేవతి చదువు ఇలా..... కాకినాడకు చెందిన కలపురెడ్డి రేవతి బి.ఎస్సీ అగ్రికల్చర్ రాజేంద్రనగర్ హైదరబాద్‌లో పూర్తి చేశారు, , యం.ఎస్సీ బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలో పూర్తి చేశారు, 2016లో యం.ఎస్సీలో బంగారు పథకాన్ని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. 2016 -17 వరకు ఘంటశాల కె.వి.కె. శాస్త్రవేత్తగా పనిచేశారు. అలాగే 2018 నుంచి 2022 వరకు పి.హెచ్.డి. ఎస్.వి. కాలేజ్. తిరుపతిలో పూర్తి చేశారు. డా. రేవతి మాటల్లో ... పి.హెచ్.డి.లో ఇలా రెండు బంగారు పథకాలు పొందటం ఎంతో ఆనందంగా ఉందనీ, మద్యతరగతి కుటుంభంలో పుట్టి ఎంతో కష్టపడి మా తల్లితండ్రుల తోర్పాటుతో చదువుకుని ఈ స్థాయికి రావటం, అలాగే పి.హెచ్.డి.లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పథకాలు తీసుకోవటం ఎంతో ఆనందాన్ని ఉందనీ, ఈ బంగారు పథకాలు తీసుకోవటం కృషి విజ్ఞాన కేంద్రంకు ఎంతో మంచి పేరు తీసుకురావటం జరిగిందనీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.శ్రీలత, నా సహ శాస్త్రవేత్తలు ఎంతో అభినందించటం నాకు ఎంతో సంస్కృతిని ఇచ్చిందన్నారు.

విద్యార్థులు, యువతకు అవగాహన సదస్సులు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దేశ అభివృద్ధి, ప్రగతిలో విద్యార్థులు-యువత కీలక పాత్ర పోషిస్తారు అయితే నేడు అందుకు భిన్నంగా పలు సమస్యలను ఎదుర్కొంటు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అటువంటి వారికి భవిష్యత్తు పాడుచేసుకొకుండా ఉండే విధంగా అవగాహన కల్పించటానికి ఈనెల 20 నుండి జూలై 20 వరకు మొరల్ లీవింగ్ పేరుతో జాతీయ స్థాయిలో ప్రచారం చేపట్టామని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హఫీజ్, రాష్ట్ర క్యాంపస్ కార్యదర్శి ఆమిర్ ఫహద్,ఉబైదుర్ రెహమాన్ తెలిపారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా విద్యార్థులు,యువకుల సమస్యలను పరిష్కరిస్తూ అహర్నిశలు కృషిచేస్తూ ఉన్నామన్నారు.నేటి యువత లక్ష్య రహిత జీవితం, నైతిక పతనానికి లోనై, యువతలో విచ్చలవిడితనం, అశ్లీలం, నగ్నత్వం, మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉన్నతమైన జీవిత లక్ష్యాన్ని విస్మరిస్తున్నారు. తమ విలువైన సమయాన్ని మొబైల్ గేమింగ్, బెట్టింగ్, ధూమపానం, మద్యానికి మరియు సామజిక మాధ్యమాలలో వెచ్చిస్తున్నారు. తద్వారా మానసిక రుగ్మతలకు గురవుతున్నారు. ఇటువంటి యువత సమస్యలపై అవగాహనా కల్పించడానికి,సంస్కరణలో భాగంగా ఎస్ఐఓ ప్రచారం చేస్తున్నామన్నారు.ఈ కాంపెయిన్ లో భాగంగా యువత వ,విద్యార్థుల సంస్కరణ దిశగా అవగాహనా కార్యక్రమాలు, మానవ జీవితం యొక్క ఉన్నత లక్షాన్ని,నైతికతను గుర్తుచేస్తూ వారిలో జవాబుదారీతనం, భాధ్యతాయుత భావాన్ని జనింపచేసి,సమాజంలో పేరుకుపోయిన చెడులను నిర్మూలించి ఉత్తమ నైతిక సమాజాన్ని నిర్మించడం వంటి వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు.ఈ ఉత్తమ నైతిక సమాజ నిర్మాణానికై ప్రభుత్వ యంత్రాంగం, విద్యావంతులు, ధార్మిక వేత్తలు, విద్యార్థి సంఘాలు, మీడియా,విచక్షణ కలిగిన పౌరులందరూ కృషి చేయాలి అని పిలుపు నిచ్చారు.

విద్యార్థులకు కిట్ పంపిణీ

విశాలాంధ్ర-తిరువూరు: లక్ష్మీపురం పాఠశాల నందు విద్యార్థుల కు గురువారం స్టూడెంట్ కిట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ గొల్లమండల. శ్రీనివాసరావు, మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని,క్రమశిక్షణతో మెలగాలని తెలియచేసారు. అనంతరం విద్యార్థుల కు స్టూడెంట్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు బి.నాగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.హరికృష్ణ ఉపాధ్యాయులు సుజాత కుమారి,పద్మలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ దినోత్సవాన్ని గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి. సుమతి మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ అందిస్తున్న సేవలు, రికార్డులు గురించి వివరిస్తూ రికార్డులను ప్రజాప్రతినిధులు, నేతలకు చూపించారు. ఉత్తమ సేవలందిస్తున్న సర్వే టీడీ శారద, సర్వేయర్ నారాయణ, వీఆర్వోలు కోట కిరణ్, గొల్లపూడి రాజేంద్రలను రెవెన్యూ దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, రైతు నాయకులు నిడమానూరి దిలీప్ కుమార్, అట్లూరి వెంకటేశ్వరరావు, మల్లుపెద్ది బోసు, నేతలు షేక్ నబీఘోరీ, బొందలపాటి వీరబాబు, మోపిదేవి వెంకటేశ్వరరావు, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి కార్యక్రమంలో పాల్గొనగా, రెవెన్యూ దినోత్సవ ప్రాధాన్యతను అధికారులు వివరించారు.

పెడనలో...

పెడన పట్టణం మార్కెట్ యార్డులో గురువారం పెడన మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలను అందించిన ఉద్యోగులను రిటైర్ అయిన రెవెన్యూ ఉద్యోగులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ 200 సర్వీసులను అందజేస్తున్నటువంటి రెవెన్యూ శాఖ సేవలు అభినందనీయమని ఆయన కొనియాడి ప్రజలకు మరింత చెరువుగా సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ రాజకీయ నాయకులకు రెవెన్యూ ఉద్యోగస్తులకు సేవలు అన్నదమ్ముల సంబంధం లాంటిదని ఆయన అన్నారు. ఈ కూటమి భారీ విజయానికి సహకరించిన ఉద్యోగస్తులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రెవిన్యూ ఉద్యోగులు నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను రెవెన్యూ సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహెబ్ కాన్, మండల పార్టీ అధ్యక్షుడు చెలపాటి ప్రసాద్, కార్యదర్శి సిరం ప్రసాద్, బంటుమిల్లి మండల అధ్యక్షుడు తులసీరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హన్ను, జనసేన పార్టీ నాయకుడు జై లక్ష్మి బ్యాంక్ అధ్యక్షుడు వరుదు రామకృష్ణ, మండల తహసిల్దార్ రాంబాబు, డిప్యూటీ తాసిల్దారు కాగిత పూర్ణచంద్రరావు, రైతులు రెవెన్యూ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

రెవెన్యూ విధులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు రెవిన్యూ కార్యాలయం ద్వారా చేయవల్సిన పనులు పై సిబ్బంది అవగాహన తో మెలగాలని వారి విధులు సక్రమంగా నిర్వహించాలని తహశీల్దార్ కె.వి.వి.సత్యనారాయణ అన్నారు.గురువారం రెవిన్యూ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రెవిన్యూ కార్యాలయం తో ముడి పడి ఉంటుందని పుట్టిన,మరణ ధృవీకరణ పత్రాలు, భూ సంబంధిత సమాచారం తదితర విషయాలు కోసం ప్రజలు మన దగ్గర వస్తారని ఆలస్యం చెయ్యకుండా వారి పనులు పరిష్కరించాల్సిన బాధ్యత మన పై ఉందని అన్నారు. ఉద్యోగులు తమ విధులు పట్ల సేవాభావం కలిగివుండాలని తెలిపారు.అనంతరం ఉద్యోగ విరమణ చేసిన విఆర్వో మోహన్ రావు ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముళ్ళపూడి సునీత,డి.టి. జోజిబాబు,రిసర్వే డి.టి.ఏసుపాదం,య్యం.ప్రసాద్ పలువురు విఆర్వో లు,విఆర్ఎ లు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోని పాలశీతలీకరణ కేంద్రం నందు రెవెన్యూ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా రెవెన్యూ శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మండలంలోని రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది, ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరు తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలకమైందని అన్నారు.అలాగే బ్రిటిష్ కాలం మునుపు నుండే రెవెన్యూ శాఖ పుట్టుకొచ్చిందన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి వ్యక్తికి పుట్టుక నుండి మరణం వరకు రెవెన్యూ శాఖతో అనుసంధానం కలిగి ఉంటుందన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖ ద్వారానే పొందాల్సి ఉంటుందన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, ఆర్వోఆర్, అడంగల్, భూమి య్నొక్క చుట్టూ కొలతలు సంబంధించిన పత్రాలు ధ్రువీకరణ చేస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రముఖులు జంగం మోహనరావు, అడుసుమిల్లి రామ్మోహనరావు, బెల్లంకొండ ఏడుకొండలు, చాపరాల బాలాజీ, ఎంపిటిసి లు సోమేశ్వరావు, ప్రభాకరావులు, మండల టీడీపీ నేతలు రైతు ప్రముఖులు వీరమాచనేని శివప్రసాదరావు, పొట్లూరి రవి, మల్లిపెద్ది సుబ్రమణ్యం, పెన్నేరు రమేష్, కొప్పినేని పిచ్చేశ్వరావు, కాగిత నరేంద్ర, సూరపనేని పరంధామయ్య, పల్లెం నరసింహారావు, పాగోలు అనిల్ తదితర నేతలు, గుడ్లవల్లేరు ఎంఈఓ, రిటైర్డ్ రెవెన్యూ అధికారి గౌతమేశ్వరరావు, సూరిబాబు, డిటి రత్నకుమారి, ఆర్ఐ షకీలా బేగం, విఆర్వో సంఘ అధ్యక్షుడు కొమరవోలు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ సమగ్రత కోసం అధికార భాష హిందీ తప్పనిసరి



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీని అమలు చేయడం తప్పనిసరి రోజువారీ విధుల్లో రాజభాష హిందీ అమలుకు సంబంధించి అన్ని చర్యలు తీసుకొవాలని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ సూచించారు.గురువారం విజయవాడ డివిజన్ 185వ డివిజనల్ అధికార భాషా అమలు కమిటీ సమావేశాన్ని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో హిందీ అనేది తప్పనిసరిగా నేర్చుకొవలసి అవసరం ఉందన్నారు. ఉత్తర,దక్షిణాది ప్రాంతాలకు వారధిగా విజయవాడ ఉంది ఇక్కడకు పలు ప్రాంతాలు నుండి వచ్చే ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించాలి అంటే హిందీ వచ్చి ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. అందుకోసం తప్పనిసరిగా రాజ్ రాజభాష యాప్‌ను వినియోగించుకొవాలన్నారు. డివిజన్‌లో ఉన్న అన్ని రైల్వేస్టేషన్‌లో పని చేసే సిబ్బంది,అధికారుల కోసం హిందీ నేర్చుకొవటానికి అనేక రకాలుగా చర్యలు చేపట్టామన్నారు.డివిజన్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి నుస్రత్ ఎం.మంద్రుప్‌కర్ జోనల్ హిందీ పుస్తక సమీక్ష పోటీలో పాల్గొని డివిజన్‌కు 2వ బహుమతి సాధించటంపై డిఆర్ఎం అమెను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన రాజభాష అధికారిఆశా మహేష్ కుమార్ ముందుగా పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా అధికార భాష అమలులో ఈ విభాగం సాధించిన పురోగతిని,ఈ త్రైమాసికంలో విజయవాడ డివిజన్, యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు హిందీ వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, టేబుల్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందని గతంలో 55 శాతం నోటింగ్స్ లక్ష్యంగా ఉన్నదానిని 84.12 శాతం పెరింగిందని అలాగే ఉత్తరప్రత్యుత్తరాల సగటున 84.81 శాతం హిందీలో ఇవ్వటం జరుగుతుందన్నారు.అధికార భాషా చట్టం కోసం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చడం మన ప్రధాన కర్తవ్యం కాబట్టి అందరూ సమన్వయం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు రైల్వే మేనేజర్స్,అదనపు ముఖ్య రాజభాష అధికారి(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ ఎడ్విన్,శ్రీనివాస్ కొండా(ఆపరేషన్స్),ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.